వెంకటర స్వామి చరిత్రము

13313

శ్రీరస్తు

శ్రీ [illegible] నమః

శ్రీ

ఇది

తిరుమల [illegible]చే

[illegible]ముగా

రచియింపఁబడి

శ్రీశంకరస్వామి శతకము

మహారాజశ్రీ

కొమాల వీరయ్య

[illegible]గారిచే

ముద్రింపఁబడినది.

శ్రీ సాధువిలాస ముద్రాక్షరశాల,

[illegible]

[illegible]

1910.

పీఠిక.

ఈచిన్నిపొత్తిమూఁదిలో ముద్రింపించినప్రతులు [illegible]డిన పదపడిమరల ముద్రింపింపుఁడని పలువిధు లస్మన్మిత్రరత్నములు త్సాహమొనర్పనందులకే సంతసించి ప్రథమముద్రణమునఁగలలోపంబులెల్ల సవరించిముద్రింపించినాఁడ. మరియు "యత్సారభూతంతదుపాసితవ్యం, హంసోయథాక్షీరమి వాంబుమిశ్రమ్" అనునట్టు లిందుఁగల దప్పులుమన్నించి యొప్పులనేగ్రహింపఁ బండితులు ప్రార్థితులగు.

మఱియు గతవత్సరము నేఁ గురజగ్రామములోఁగల శ్రీమోగి శ్రీనివాస బాలికాపాఠశాలలో నుపాధ్యాయునిఁగా నుండు టెఱిఁగి తత్పాఠశాలా సంవత్సరోత్సవమునఁ బ్రదర్శించుటకనుకూలముగా నుండునట్టుల నవనాగరికతంబురిఁగొల్పందగు నట్టినాటక మొండు రచింపుఁడని యేతత్పాఠశాలా సంఘము వారు ప్రోత్సాహమొనర్పనందులకే నియ్యకొనినానేర్చినకొలంది, స్త్రీవిద్యావశ్యకత, అతిబాల్యోద్వాహ నిషేధ త్యాది సద్విషయములంజేర్చి గద్య పద్య హృద్యాత్మకంబుగా నాలుగంకములుగల "విద్యావతీవిలాసము" అను నాటకము రచించితి. అయ్యది తత్పాఠశాలా బాలికలచే నేతత్పాఠశాలా సంవత్సరోత్సవమున (15—5—09) ప్రదర్శింపఁబడి తత్సమయమున సభికులచే మెప్పుబొంది బహుమతినందియున్నయది. తద్వృత్తాంతము వార్తాపత్రికలముఖతా ప్రచురమయినందున పెక్కుతావులనుంచి తత్ప్రతికులకు జాబులువచ్చియున్నవి. అందులకు నేఁ నిపుడఁగాఁమి వెంటనే ముద్రింపించి కుతుకవారలకందఁజేయజాలకఁ జింతిలుచుండ; మత్ప్రియపుత్రులుకొందఱు దోడ్పడి దానిఁ ముద్రింపింపఁ దొరకొనిరి. గానఁ దానిని సాధ్యమైనంతత్వరగా నందఁజేయఁగల దానియొక్క ఫలితము చదువరులకు విదితము కాఁగలదు. సరళహృదయులగు పురగ్రామణులెల్లఱు దెప్పించిచూచి మరల నూత్నగ్రంథరచనకు త్సాహ మొనర్చెదరని దలంచెదిని.

ఇట్లు
విబుధవిధేయుఁడు,
దేవినేని సూరయ్య.

శ్రీరస్తు.

సీ॥ శ్రీదివిసీమణ బరిడవిల్లుకొల్లిత్తపా
లెమ్ము యేధన్యు వాసమ్ము? చూడ! ।
శ్రేమాలవంశవార్ధిశరద్రాకాసు
ధాకరుండేసుగుణాకరుండు? ।
మార్గణప్రకరకామ్యాంబుఁదీర్పంగన
ర్ఘ్యమసుతుండేవదాన్యమహితుండు? ।
లలనావతంసమాలక్ష్మాంబనెడిపతి
వ్రతతపఃఫలమేధురంధరుండు? ।
వ్రీతాఘుఁడనఁగఁబ్రఖ్యాతిఁగాంచినకోట
యాత్మజుండేసదయాత్మకుండు? ॥

గీ॥ ప్రసితుఁడట్టిఁడుప్రథమవర్ణముల వాఁడు ।
యశముఁగాంచె; ముకుందస్వామిశతకంబుఁ ।
గారవమునముద్రింపించిఘనులకోస; ।
మక్కుణీశుఁడయ్యశఘునిఁబ్రోఁచుఁగాత ॥
వ॥ మఱియు ॥

కం॥ పాత్త్రంబులనుపమతిన ।
చ్చాత్తింపఁగఁబాపులూరిసుబ్రహ్మణ్యం।
డిత్తఱిఁదోడ్పడెనాసుగు ।
ణోత్తమునకువందనంబు లొనరింతు నిగీ॥

ఇట్లు

1910

విబుధవిధేయుఁడు,

దేవినేని సూరయ్య.

శ్రీ

కృష్ణగురుపరబ్రహ్మణేనమః.

—ముకుందస్వామి శతకము.—

కందపద్యములు.

—:(o):—

శ్రీ రుక్మిణీమణీ హృ।
త్సారసమార్తాండ! పాకశాసనముఖబృం
దారకనుతనిగమార్థవి।
చారా! నతమౌనిబృందశరణముకుందా ॥ 1

మురదమనవిజిత నరకా।
సురసురపూజిత పదాబ్జసురచిరలక్ష్మీ।
వరవరములొసఁగుము కృపా।
కరకరములుమోడ్తుఁగరుడగమనముకుందా ॥ 2

కుంభీంద్రునిమొరవినియా।
కుంభిరముఁదునిమిసురలుకొనియాడఁగనా।
కుంభీంద్రునిఁబ్రోచినకరు।
ణాంభోనిధివంచుఁదలఁతునసఘముకుందా ॥ 3

దవముఁగగబళించియుఁగా।
రవమునఁగోపికలనెల్లరక్షించినమా।
ధవనీనామమునేసం।
స్తవమునొనర్త్యనిమిషప్రశస్తముకుందా ॥ 4

స్వామీ! మనవినిఁగైకొన।
వేమీ? కామితములొసఁగవేమీ? దయరా।
దేమీ? ననుఁబ్రోవఁగరా।
వేమీ? చలమునకుఁగలమదేమీ? ముకుందా ॥ 5

మితమా! భక్తికిలక్ష్మీ ।
పతి! శుకప్రహ్లాదముఖ్యభక్తులవలె నీ ।
మతిసంతసింపఁజేయఁగ ।
మతిహీనుఁడఁగరుణఁజూడు మహితముకుందా ॥ 6

శరణాగతసంరక్షణ ।
బిరుదునుపూనితివటంచు పృథివీస్థలిలో ।
సరసులునుడువఁగవిని నే ।
శరణంటినిపన్నగేంద్ర శయనముకుందా ॥ 7

తలఁచెదనీమహిమంబులు ।
గొలచెదనీపదయుగంబుఁగురతరభక్తిన్ ।
నిలచెదనీమందిరమునఁ ।
బిలచెదఁ "కృష్ణా" యటంచుఁ బేర్మిముకుందా ॥ 8

కమలదళేక్షణనీపద ।
కమలములుమదీయ హృదయకమలంబునఁ గూ ।
రిమిఁగొలచినీదుకారు ।
ణ్యమునన్ శతకంబుఁగూర్తు నమలముకుందా ॥ 9

మునిసతినేరములెన్నకఁ ।
బనివడిశాపంబువాపిపటుతరగతినే ।
వినకరణివాదునేరము ।
లనునెంచకనేలుమిందు లపనముకుందా ॥ 10

ఇలఁగలువఱేనికొలకుఁ ।
గలువలెమనుసూచుమాడ్కిఁగటివేలుప! నీ ।
సలలితముఖేందుబింబముఁ ।
దిలకింపఁగఁగోరుచుంటిఁదివ్యముకుందా ॥ 11

దినరాజవంశమున సం ।
జననము నొందియుఁబురారిచాపమణఁచియూ ।
జనకసుతన్ పరిణయ మొం ।
దిననీమహిమెన్నవశమె! దేవ! ముకుందా ॥ 12

దేవా! భవన్మహిమ! నా ।
శీవిషరాడ్బ్రహ్మచంద్రశేఖరులకు సం ।
భావింపసాధ్యమే? యిం ।
దీవరనిభగాత్ర మేరు ధీరముకుందా ॥ 13

ప్రవరింపనీదుమహిమము ।
భువినెన్నఁగనెవరివశము పురుషోత్తమ నే ।
నవివేకినందులో నా ।
కు; వశమగునె? స్వర్ణమయదుకూలముకుందా ॥ 14

నేరములెన్నక భక్తులఁ ।
గారుణ్యముతోడ నేలుఘనుఁడవనుచుఁ నే ।
గోరిభజించితినిఁక నా ।
భారమునీదే మహానుభావముకుందా ॥ 15

నిరతంబునీదునామము ।
స్మరియించినజనము లెల్లస్మయవిరహితులై ।
స్ఫురితభవదీయపాదాం ।
బురుహంబులుగాంతురు ప్రబోధముకుందా ॥ 16

సూనాస్త్రజనక భవహర ।
దానవకులవనకుఠార! దామోదర శ్రీ ।
తానతురంగనత సం ।
తానద్రుమయదుకులావతంసముకుందా ॥ 17

రవికోటితేజలక్ష్మీ ।
ధవధవళయశోవిభూష తామరసకులో ।
ద్భవభవనుతయదుకుల సం ।
భవభవములుబాపుమసురభంగముకుందా ॥ 18

యమునాసతిమనోహర ।
సుమశరజననీముఖాబ్జసూర! విబుధసం ।
యమిబృందహృదయకమల ।
భ్రమర! కృపాకర త్రిలోకభరణ ముకుందా ॥ 19

నారాయణనీనామముఁ ।
బారాయణసేతునెపుడుభక్తిదలిర్పన్ ।
ఘోరములుబాపినను నీ ।
గారంబుననేలుమర్థికల్పముకుందా ॥ 20

మధుసూదన! నీనామము ।
మధుచూతఫలములకంటెమాధుర్యంబై ।
ప్రధితముగ నెప్పుగద! వా ।
రధిబంధనరవితనూజరమణముకుందా ॥ 21

ధేనువులవెంటఁగోడెలు ।
మానితముగనుండుకరణిమహితలమున స ।
న్మానితభక్తజనావళి ।
తోనీవుండెదవుభక్తతోషముకుందా ॥ 22

యదువంశతిలక నీమృదు ॥
పదయుగములునాదుహృదయపంకజమందున్ ।
కుదురుగనిలుపుమెపుడునా ।
రదగానవినోదకుందరదనముకుందా । 23

ప్రధిపూజితపదయుగ మ
న్మథజనకప్రవిమలాత్మమఘువదనుజ కం ।
బుధిపర్యంకచతుర్భుజ ।
విధుమకుటసుపర్వబృందవినుతముకుందా ॥ 24

రక్షా! దనుజద్విపహ ।
ర్యక్షా! నవబిసరుహాక్ష! యనిమిషముఖ్యా ।
ధ్యక్షా! కమలాయుత స ।
ద్వక్షా! శరణంటినమరపక్షముకుందా ॥ 25

చిలువలరాయనిపైనా ।
కలుములజవరాలిఁగూడికడుమోదముఁజే ।
న్నలరఁగఁబరుండిముజ్జగ ।
ములనేలుచునుందువమలమూర్తిముకుందా ॥ 26

తరణికులచంద్రదామో ।
దరనరహరివాసుదేవదైత్యారిరమా ।
వరపురుషోత్తమధారా ।
ధరసన్నాభగాత్రసుగుణధామముకుందా ॥

మునిజనరక్షణనామన ।
వినివినికరుణార్ద్రదృష్టివెలయఁగనన్మ్రొన్
గనికనికరింపుమొగిఁబని ।
గొనికొనియాడెదనుముక్తికొలఁకుముకుందా ॥ 28

సురవల్లభుఁడాగ్రహమునఁ ।
గురుతరపాషాణవృష్టిఁగురియింపఁగమం ।
దరనగమునెత్తియార్తులఁ ।
గరుణించినభక్తబృందకల్పముకుందా ॥ 29

జలకములాడెడువనితల ।
వలువలుగొనిపొన్నమ్రానువడినెక్కినమం ।
జులమగునీబాల్యపులీ ।
లలునాడుమనంబున్దలంతుముకుందా ॥ 30

నరునకుసారథివై సం ।
గరమునఁగెలుపొందఁజేసికౌరవగణమున్ ।
బరిమార్చికుంతితనయులఁ ।
గరుణించినఘనుఁడవీవుకావె? ముకుందా । 31

హృదయముననీదునామము ।
వదలకఁగొనియాడుచుండుప్రహ్లాదునొగిన్ ।
బెదరించుకనకకశ్యపు ।
నెదఁజీరివధింపలేదె? నృహరిముకుందా ॥ 32

దనుజకులహననకమలా ।
సనసనకసనందనాదిసన్నుతదీనా ।
వనవనజనాభగరుడగ ।
మనమనసిజజనకకనకమకుటముకుందా ॥ 33

యాచనకావలెనా! భవ।
మోచన! భక్తులనుఁబ్రోవఁబూర్వమునిట్లా।
లోచనఁజేసితివా? వై।
రోచనమదహరణపదసరోజ! ముకుందా॥ 48

గరుడగమననీహృదయము।
కరుగదుగద! యెంతకైనఁగనుఁగొనఁగానా।
మొరవినికరుణించుటకై।
వ్వారుగలరో! దెల్పుమబ్జవదనముకుందా॥ 49

కయ్యమ! ననుఁబ్రోచుటకో।
దయ్యమ! నినునమ్మియున్నదాసులఁదోలుతఁగ్।
నెయ్యమునమనుపవేయటు।
చయ్యనరక్షించుమమలచరితముకుందా॥ 50

రతినాథజనక! నేరతి।
పతితుడననిదలతువేమొ! పరికింపరమా।
పతి! నీనామమునుడివెదు।
పతితులుపావనులుగారె? పరమముకుందా॥ 51

మునుక్రూరుఁడజామిళుఁడు।
దనయవసానసమయమునఁదనయునినారా।
యణయనిభవదాఖ్యనునుడి।
వినఁబావనుఁజేయలేదె? విమలముకుందా॥ 52

ఇలలోననీదునామముఁ।
గల్లనైననుభక్తినైనఁగలహమునైనన్।
దలఁచినఁబామరులోగిని।
ష్ఠులుపాత్ములగుదురువిగతకలుషముకుందా॥ 53

దితిజకులాంతక! నీపై।
నతిక్రోధముఁబూనితూలనాడినయాదు।
ర్మతిశిశుపాలునకుఁగృపా।
మతినొసఁగవె? పరమపదవి! మహితముకుందా 54

జనకసుతనయుని నేరము ।
లను నెంచనిమాడ్కిఁ దప్పులను నెంచకఁ గ్ర ।
క్కుననన్నోముటకుని ।
న్ననిశమునర్థించుచుంటినయ్యముకుందా ॥ 55

ద్విజేంద్రుసుతునిఁదునిమియు ।
రవిసుతునకురాజ్యమొసఁగిరక్షింపవె? మా ।
ధవనీదరిఁజేరినభ ।
క్తవర్గమునకేమికొదువగలదు' ముకుందా ॥ 56

విమలాత్మక! "సర్వం" వి ।
ష్ణుమయంజగదనుచుస్మృతులునుడువఁగవినిస ।
ర్వముఁద్వన్మయమనిమద్హృద ।
యమున౯నినునమ్మియుంటిసరసిముకుందా ॥ 57

నరజన్మమెత్తినందుకుఁ ।
బురుషోత్తమనీదుపాదపుష్కరయుగముల్
గురుతరభక్తిఁగొలువవలెఁ ।
దిరిగిజననమొందకుండఁదివిరిముకుందా ॥ 58

వాయుకుమారునికైవడి ।
శ్రీయుత! నీమనసుఁదృప్తిఁజేయఁగనేఁద్వ ।
న్మాయావృతుఁడైయుంటిగ్ర ।
హాయతచిత్తమునఁబ్రోవుమయ్యముకుందా ॥ 59

రయముననామదిఁగలసెం ।
దియములుపొఁడించియుష్మదీయపదాబ్జ ।
ద్వయముమదీయహృదిన్ని ।
శ్చయముగనిలుపుముయశోవిశాలముకుందా ॥ 60

లంకాధిపుఁడగురావణుఁ ।
బింకముఁబోనణఁచికాశ్యపీసుతనునిరా ।
తంకముఁగ్గైఁకొనిననీ ।
బింకమునేమందుఁగదనభీమ! ముకుందా ॥ 61

దరిఁగానరానిభవసా ।
గరమునమగ్నుండనైతిఁగర్మానుగతిన్ ।
కరుణించినీదునామ ।
స్మరణమనెడునావనొసఁగిమనుపుముకుందా ॥ 62

రుచిరమగునీదునామము ।
శచీధవ' గిరీశపద్మసంభవప్రముఖుల్ ।
రుచిఁదెలిసిసర్వదాని ।
నచలాత్ములఁదలఁచిధన్యులైరిముకుందా ॥ 63

ఇహలోకసౌఖ్యములఁగని ।
మహినవిదిరమనిదలంచిమానవులుసరో ।
రుహనేత్ర! నీదునామము ।
రహిఁదలపరేఁజెడుదురఘవిరహితముకుందా ॥ 64

హరియనినీనామమునొక ।
పరినుడివినఁజాలుఘోరపాపుండైనన్ ।
పరమపవిత్రుండై నీ ।
చరణయుగముఁగాంచునమలచరితముకుందా ॥ 65

లోలాత్ములవైఖరిగని ।
జాలిఁగభ్రమఁజెందిబుద్ధిఁజాంచల్యముచేఁ ।
గాలగతినెఱుఁగకింతటి ।
కాలముఁగడపితినివిజితకామన్ముకుందా ॥ 66

క్షుఁబాపకర్ముఁడితఁడని ।
విడుమటన్యాయంబుఁగాదువిమలాత్మక'సి ॥
యడుగుఁజంబునరాతినిఁ ।
బడతినిఁగాఁజేయులేదె'పరంగముకుందా ॥ 67

సుజనాధారుఁడవనిని ।
భజనానందముగఁజేతుభావములోనీ ।
రజనాథ' కిరుఁటతోసా ।
మజనాథునిఁగాచినటులమనుపుముకుందా ॥ 68

ఖరకరవంశాబ్ధిసుధా!
కరకరటాసురునిఁజేర్మిగాచినటులశ్రీ ।
ధరధరణిలోననుఁగా ।
వరవరదమునుంచిభక్తవరదముకుందా ॥ 69

మురళీవినోదవైకుం।
ఠరమారమణాచ్యుతగరుడధ్వజదామో ।
దరచక్రపాణిపీతాం ।
బరశౌరినృసింహాకృష్ణపాహిముకుందా ॥ 70

లవితాంగ!లాతివేల్పులఁ ।
గొలచికొలచివిసికితుదకుఁగుర్తుఁదెలిసియో ।
జలజాక్ష! నీదుపాదం ।
బులుబాలఁగనమ్మియుంటిఁబుడమిముకుందా॥ 71

నుతపాత్రములగునీపద।
శతపత్రములిలనుభక్తశరణములనిస ।
న్నుతగాత్రనాదుమదినివి।
జితశాత్రవబృంద! వినుతిసేతుముకుందా॥ 72

భవదూర!"నదైవంకే ।
శవాత్పరఁ" మనందనసువచనమారసికే ।
శవ! నీనామమునేసం
స్తవముఁగావించుచుంటిఁదవిలిముకుందా ॥ 73

విందారగించిమహదా ।
నందంబునవికురుఁగాదినావనిమదినిం
పొందఁగనీపాజ్జ ।
ద్వంద్వముఁగొనియూషుచుంటివరదముకుందా ॥ 74

చిరునగవుమోముతో నొక ।
పరినాముంమనకువచ్చిభాషించిననీ ।
సరసఁపుఁబలుకులువిని నే
గరమహదుగసంతసింతుఁగదర! ముకుందా ॥ 75

భగవంతుఁడవనిమొఱఁగక ।
నగణితముగనాయశోదయాత్మజుఁడనుచిం ।
పగునీచెయ్దులుగనిచె ।
ల్వుగసంతసమొందుఁగాపాలోలముకుందా ॥ 76

వరములొసంగుచుభక్తులఁ ।
దనుచుగరక్షించుచునట్టిదాతవనుచునీ ।
దరిఁజేరివేఁడితినిన ।
త్వరితమురక్షించుమఖిలఫలదముకుందా ॥ 77

బంధువులుండియునాభవ ।
బంధములెడఁబాపఁగలరె? పరికింపఁగనా ।
బంధములువాపిబ్రోచెడి ।
బంధువుఁడవుఁనీవుఁదక్కఁబరులె! ముకుందా ॥ 78

ధనకనకవస్తువాహన ।
తనువులుతిరమనుచుఁదలఁచితిగ్దయుభ్రాంతిన్ ।
గొనిమూఁడనైతివతజీ ।
నవ! నీనామంబునింతవలఁకుముకుందా ॥ 79

మునునేఁగావించినఫల ।
మునఁనీపాదాబ్జయుగముమోదంబుననేఁ ।
గొనిమూఁడఁగలిగితిఁకనీ ।
కనికరమునధన్యుఁడౌదుఁగరముముకుందా ॥ 80

లలనారూపముదాల్చిన ।
విలసితభవదీయమాయవిశ్వములోని ।
శ్చలచిత్తులెఱిఁగిమెలఁగుదు ।
రలఘుసుగుణభూషకౌస్తుభాంకముకుందా ॥ 81

నుడివెదనినామమునెప్పు ।
డుడిగెదనిహభోగకాంక్షలాగినికృపచేఁ ।
గడచెదఁగలుషార్ణవమును ।
నడిగెదమోక్షముసుదర్శనాంకముకుందా ॥ 82

బాణాసురదౌవారికుఁ ।
బాణంబుండునిమినట్టిప్రబలుఁడ! త్రిజగ ।
త్త్రాణుఁడవీవనుచుఁజగ ।
త్ప్రాణాత్మజవినుతనిన్నుఁదలఁతుముకుందా ॥ 83

సిరిగంధముమేనలఁదిన ।
దరుణింగరపద్మములనుదాకిమహాసుం ।
దరిఁగానొనర్చిదానిన్ ।
గరుణింపవె వాంఛదీర్చికరుణముకుందా ॥ 84

త్రమకారుణ్యముచేఁబూ ।
ర్వ్యమునెందగా! ధన్యులైరివర్ణింపఁగశ ।
క్యమె? శ్వస్మహామహిమ! కూ ।
రిమినేలుముజలదనిభశరీరముకుందా ॥ 85

దశరధకుమారభక్తుల ।
కుశలముగానేలినట్టిగురుచరిత్రంబుల్ ।
విదశముగనేఁడెఱింగితి ।
శశిశేఖరమిత్ర! నీకుశరణుముకుందా ॥ 86

నందకధర! ముల్లోకము ।
లందుననీసాటివేల్పునారయనొకఁడున్ ।
ఎందుఁగనరాఁడుకదా! ।
నందాత్మజసర్వలోకనాథముకుందా ॥ 87

త్రరమా! నినుఁగొలియుండఁగ ।
వరమానసులైనశంభువాక్పతిజగ్గీ ।
కరవల్లభషణ్ముఖని ।
ర్జరగురుపుల్కైసనుగుణజాలముకుందా ॥ 88

రభసంబునమొరవినికా ।
స్తుభభూషణపూర్ణప్రేమతోనిప్పుడునా ।
కభయమొసంగుములేఖ ।
ర్షభపూజితపాదయుగ్మశరణముకుందా ॥ 89

మురివెమునఁదీర్ఘయాత్రలు ।
దిరిగినఫలితంబు లేదుస్థిరతరభక్తిన్ ।
హరియనిత్వదీయనామ ।
స్మరణమొనర్చినను జాలుసదయముకుందా ॥ 90

హయమేధాదిక్రతువులు ।
ప్రియముగఁగావించినట్టిపెద్దలకంటెన్ ।
నయగుణులగుభక్తులెయా ।
రయఘనులఁటగాదె? ఖగతురంగముకుందా॥ 91

రిపువర్గమును జయించియుఁ ।
జపలత్వమునుడిగిభక్తిసంయుతముగనీ ।
దు; పవిత్రమైననామము ।
నుపఠించినజనులుముక్తినొంద్రుముకుందా 92

క్ర కలాసముఁజేదాఁకిఁ ।
బకటితకలుషమును బాసిభాసురలీలన్
సుకృతమగుపదవిఁగాంచెను ।
నకలంకుఁడవఁగఁజెల్లునౌర! ముకుందా ॥ 93

పరికింపనార్యజనములఁ ।
గపుణించుటయెంచిచూడఘనమగుపనికా ।
దరయననువంటిదీనులఁ ।
గపుణించుటనీకుఁజాలఘనతముకుందా ॥ 94

నుతియించెదనీనామము ।
మతినుంచెదనీదుపదకమలయుగ్మంబుల్ ।
యతులితమగునీసద్గుణ ।
తతినెంచెదననవరతముఁదవిలిముకుందా ॥ 95

పశుపులకాపరి! నేనొక ।
పశువునుయేమెఱుఁగనట్టిపాపాత్ముఁడ! నా ।
వశమగునె? నినునుతింపఁగఁ ।
బశుపతిప్రముఖార్చితాంఘ్రిపద్మముకుందా ॥ 96

రజతాద్రిధీర! మునుసా ।
మజమునురక్షించుమాటమదిఁబరికింపక ।
నిజమైనసన్నుఁబ్రోచెద ।
వజసురముఖులెల్లమెచ్చనవనిముకుందా ॥ 97

మసుగునఁజేరిశరణుశ్రీ ।
ముంహారకగుణింపుమనుచు మొరలిడఁగాగా ।
నా మొరవినవదేమి యింకనక
గరుణించుటకెవ్వరిలనుగలరు? ముకుందా ॥ 98

పరమమురాత్మండితని ।
మొరవినఁబనిలేదటనినఁబురుషోత్తమ! నీ ।
బిరుదునకుమోసమగునీ ।
కరయకవెసఁగరుణఁజూడుమయ్యముకుందా ॥ 99

దనుజారి! "పతితజనపా ।
వనబిరుదు" వహింపలేదె! వరదాయక నా ।
మనవినిచేకొనిప్రోవఁగ ।
ననుమానమదేమి! యింకనరయముకుందా ॥ 100

వికసితపద్మదళేక్షణ ।
ప్రకటితముగనీదుపాదపద్మంబులునా ।
కొకవిధముతఁజూపినీకృప ।
నకలంకునిఁగానొనర్చుమనఘముకుందా ॥ 101

గంగాధరప్రముఖనుతభు ।
జంగాధిపతల్పభక్తజనకల్పకృపా ।
పాంగావతంసకలుషవి ।
భంగానిఖిలప్రపంచభరణముకుందా ॥ 102

దురితములువాపిననునీ ।
కరుణకునర్హాతముఁజేయఁగావేడెదనిం ।
కరమరఁగావింపకస ।
త్వరముగరక్షింపుమురగతల్పముకుందా ॥ 103

ఋషులఁబరీక్షించినటుల ।
వృషభధ్వజమిత్ర ! ననుబరీక్షింపకఁగ ।
ల్మషరహిత! వేగనాక ।
ల్మషములు నెడఁబాపిబ్రోవుమహితముకుందా ॥ 104

శ్రీహరినారాయణమూం ।
పాహియనుచునీమభజనభక్తిఁదనరవై ।
దేహీయుతసల్పెదనా ।
కేహానియు జెంపనీయకిలనుముకుందా ॥ 105

కపటంబును సేయకుముకృ ।
ష్ణపరాత్పరవాసుదేవనారాయణనే ।
నపరాధినిశరణంటిని ;
కృపనేలుముభక్తకల్పవృక్షముకుందా ॥ 106

ధరసఁదేవినేనికులపూ ।
తసుధాకరుఁడైనవేంకటస్వామికిసా ।
రసగుణిపిచ్చమ్మకును ।
గ్రసుతుండనుసూరయాఖ్యకవినిముకుందా ॥ 107

మునమునముకుందశతకముఁ ।
జదివిన, వ్రాసిన, వినినసుజనులకునిత్యా ।
భ్యుదయమొసంగుముపేర్మిం ।
బునసన్నిభగాత్రవందనప్రముకుందా ॥ 108

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

— తేటగీతము —

శో భకృద్వత్సరాశ్వీజశుక్లపక్ష ।
సితమిఁగురువాసరంబునఁదగముకుంద ।
శతకమునుబూర్తిఁజేసిచేసితిభవత్ప
దార్పితంబుగసద్భక్తినలరఁగృష్ణ ॥

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.

— మంగళహారతి —

ఫరజు రాగం — ఆదితాళం

మంగళంశౌరి శుభ మంగళంనృహరీ ।
రంగదరాతివి భంగహారిప్రియ సంగదయాపాంగా ॥మం॥

1 కామరిపుస్తోత్రా ఘన శ్యామనిభగాత్రా ।
ధామదనుజవి రామరఘుకుల సోమరమణభీమ ॥మం॥

2 సేవకాధారా బృందావనవిహారా ।
దేవనుతవసు దేవసుతమహా । దేవభయరహిత ॥మం॥

3 భానుకులరాజా శత భానుసమతేజా ।
దీనజనసం తానసుగుణని ధానఖగయానా ॥మం॥

4 చక్రాయుధధారా ధర తక్రపురవిహారా
చక్రిశయనని ర్వక్రపరాక్రమ నక్రమదవిదారా ॥మం॥

5 భాసురముగభువిని సూర దాసునేలుదువని ।
వాసిగననుదయ జేసికావుమని దోసిలియొగ్గితిని ॥మం॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సర్వంశ్రీకృష్ణార్పణమస్తు



శుద్ధపత్రిక.

పద్యసంఖ్య	తప్పు.	ఒప్పు.
పీఠిక 5 పంక్తి.	త్సరమి	త్సీరమి
5	గతమదేమో	గతమదేమి
10	విసకరణి	లిసకరణి
11	గలువకోని	గలువలకోని
13	సాద్యామే	సాధ్యామే
19	సతి	సతీ
21	నెప్పు	నొప్పు
27	సన్నాభ	సన్నిభ
28	నమ్రక	నమ్నక
36	రాద	దాదా
37	ప్రియ	క్రియ
42	ప్రియి	క్రియ
44	లలామ	లలామా
63	నచలాత్మ	న్నచలాత్మ
71	బాల	చాల
90	మురివె	ముదిశ్రా
92	నొంద్రు	నొంద్రు
98	నామొగి	మొధ
99	నీకరయుత	నీవరయుక
106	కపటంబును.	కపటంబు

ప్రకటన.

ఏతత్కవికృత గ్రంథములు.

ముకుందస్వామి శతకము	...	...	...	రు	0-1-0
నగరేశ్వర శతకము	...	...	...	,,	0-1-0
కుమారబోధిని ..	...	...	...	,,	0-2-0
విద్యావతీవిలాసము	...	...	...	,,	0-1-0

ఈ పుస్తకములు కావలయువారలీదిగువ యడ్రస్సునకు వ్రాసికొన వలయును. పదిప్రతులకొక ప్రతి బహుమానము మీయఁబడును.

ఇట్లు,
ధూళిపాళ వెంకటేశ్వర్లు,
టీచరు,
ఎలిమెంటరీ పాఠశాల,
కోజ.
దివి తాలూకా.